భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
**BHARATIYA JANATA PARTY**
**Telangana**
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

## డా॥ కె. లక్ష్మన్, MLA, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు

## 03.09.2018 నాడు హైదరాబాద్‌లో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడిన అంశాలు

గత పది పదిహేను రోజులుగా వందల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి ప్రచారం చేసినా ప్రజల నుంచి ఎందుకు రాలేదు. పెద్ద ఎత్తున ప్రజలు సభకు విచ్చేస్తారని, ప్రజానీకం ఎక్కడివాళ్లక్కడ తమ ప్రయాణాన్ని మానుకోవాలని ప్రచారం చేసినా, సభ పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయ్యింది. ఈ సభ చూసినట్లయితే 'హౌస్ ఫుల్– కలెక్షన్స్ నిల్' అన్నట్లుగా ఉన్నది. ప్రగతి నివేదన సభ కాస్తా కెసిఆర్‌కు ఆవేదన మిగిల్చింది. వారసుడికి పట్టాభిషేకం కోసం ఏర్పాటుచేసిన సభగా, ఎన్నికల శంఖారావం సభగా చేసినా టీఆర్ఎస్ పార్టీకి సెల్ఫ్ గోల్‌గా మారింది. దేశంలో ఏ రాజకీయ పార్టీ ఇన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, అధికార దుర్వినియోగం చేసిన దాఖలాలు లేవు. డబ్బులు వెదజల్లి రాజకీయాలు చేయాలనుకునే వారికి కాలం చెల్లిందని ఈ సభ ద్వారా తెలంగాణ ప్రజలు నిరూపించారు. ప్రజల అభిమానం లేకుంటే ఎన్ని చేసినా ప్రయోజనం శూన్యం అని ఈ సభ ద్వారా నిరూపితమైంది. అబద్ధాలు, అసత్యాలు ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈసభలో నివేదిక లేదు; ప్రగతి లేదు.

ధనబలంతో, అధికార బలంతో, అహంకారంతో ప్రజల మనసును గెలుచుకోలేమని అనేది తెలుసుకోవాలి. తెలంగాణ సమాజం కెసిఆర్ అహంకారం, అధికారాన్ని, ఈ సభకు ప్రజలు పలుచగా వచ్చి నిరూపించినందుకు తెలంగాణ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. ఇది ప్రజాస్వామిక విజయం. తెలంగాణ సమాజం పోరాటాలతో సబ్బండ వర్గాల ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణ. కుటుంబ పాలనను తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ఈ సభ నిరూపితమైంది. దశ దిశ లేకుండా, నిరాశా నిస్పృహతో పేలవంగా ముఖ్యమంత్రి మాట్లాడుతున్నప్పుడు వేదికపై ఉన్న నాయకులు ముఖంలో రక్తపుబొట్టు లేనట్టు జీవం లేనట్టు ఉన్నారు.

రెండు పడకల గదుల కోసం ఎదురు చూస్తున్న వారి గురించి, నిరుద్యోగ యువత ఉద్యోగాల భర్తీ గురించి, దళితులకు మూడు ఎకరాల గురించి, 12 శాతం ఎస్టీ రిజర్వేషన్ల గురించి, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ గురించి ఎత్తకుండా, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీళ్లు ఇవ్వకుంటే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడిగను అన్న కెసిఆర్ నాల్గున్నర సంవత్సరాలలో 46 శాతం పల్లెలకు నీళ్లు ఇవ్వగలుగుతున్నాం చెప్పినట్టు వచ్చింది. అంటే మిగతా ఆరు నెలల్లో ఏ విధంగా ఇంటింటికి నీళ్లు ఇవ్వగలుగుతారు. ముందస్తు ఉన్నట్లయితే మూడు నెలల్లోనే 100% నీళ్లు; ఇంటింటికి నీళ్లు ఎలా ఇవ్వగలుగుతారు? ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన కేసీఆర్ దేశంలోనే నెంబర్ 1 అప్పుల రాష్ట్రంగా కెసిఆర్ ప్రభుత్వం మార్చింది. ప్రజల ఓటు అడిగే నైతిక హక్కు లేదు. ముందస్తు అంశాన్ని తెరమీదికి తీసుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను ముఖ్యమంత్రి తమ గొప్పగా చెప్పుకుంటూ తన ఖాతాలో వేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వంపై నిందలు మోపే ప్రయత్నం చేసినా; ప్రజల నుంచి ఏ మాత్రం స్పందన లేకపోవడం, ముఖ్యమంత్రి అబద్ధాలను ప్రజలు గ్రహించారు. దేశవ్యాప్తంగా శ్రీ నరేంద్ర మోది తీసుకువచ్చిన సంస్కరణలో భాగంగా రాష్ట్రంలో 24 గంటల కరెంటు ఇవ్వడం సాధ్యమైంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగున్నర సంవత్సరాలలో అధనంగా ఒక్క యూనిట్ విద్యుత్ కూడా ఉత్పత్తి చేయలేదన్న విషయం అందరికీ తెలుసు.

25 లక్షల మంది వస్తారని ఊదర కొట్టిన టిఆర్ఎస్ పార్టీ; వారు పంపించిన వీడియో క్లిప్పింగులు ఫోటోల ద్వారా అన్ని ప్రాంతాల్లో ఖాళీగా, పలుచగా దర్శనం ఇచ్చాయి. ఎన్ని వందల కోట్లు ఖర్చు పెట్టినా మూడు లక్షలకు మించి జనం రాకపోవడం రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న ఆగ్రహాన్ని తెలియజేస్తున్నది. మాటల గారడితో ప్రజలను, జాతీయ మీడియాను మభ్యపెట్టే ప్రయత్నం బహిర్గతమై టిఆర్ ఎస్ పార్టీ తన పరువును తానే బజారుకీడ్చుకున్నది.

ఉత్తరప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన సభకు ప్రధాన మంత్రితో సహా ఎవరి భోజనం వారే తీసుకొచ్చికుని సభను విజయవంతం చేయడం జరిగింది. ఆ సభ చారిత్రాత్మకమైనది, అపూర్వమైంది. ప్రధానమంత్రి సైతం సభలో కూర్చొని ఇంటి నుంచి తీసుకొచ్చిన భోజనాన్ని తినడం జరిగింది. ఎవరి రవాణా ఖర్చులను వారే భరించుకున్నారు,తక్కువ వ్యయంతో కొన్ని లక్షల మందితో జరిగిన ఉత్తరప్రదేశ్ సభతో పోల్చితే ఏ మూలకు టిఆర్ఎస్ సభ సరితూగదు.

జనాభాలో 54 శాతం ఉన్న బీసీల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది ఎంత? ఖర్చు పెట్టింది ఎంతో చెప్పాలి. ప్రగతి నివేదికలో ఎందుకు బహిర్గతం చేయలేదు. ఎంబీసీలకు వెయ్యి కోట్లు అన్నారు! కనీసం ఎంబీసీలను గుర్తించే స్థితిలో ఈ ప్రభుత్వం లేదు. కర్రు కాల్చి వాత పెట్టడానికి సబ్బండ వర్గాలు సిద్ధంగా ఉన్నాయి. తెలంగాణ తన వల్లే సాధ్యమైందని మరోసారి తెలంగాణ ప్రజల ముందు పెట్టి సెంటిమెంటుతో గట్టెక్కే కుట్రలు చేస్తున్నారు. కానీ పన్నెండు వందల మంది తెలంగాణ కోసం అమరులైన వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించ లేదు. అమరులకు పది లక్షల రూపాయల నగదు, ఇంటికో ఉద్యోగం, రెండు పడకల గది ఇస్తామని చెప్పి; 400 మంది మాత్రమే అమరులయ్యారని ప్రభుత్వం తేల్చేయడం అంటే.. అమరులను గుర్తించడంలో ఈ ప్రభుత్వ

**భారతీయ జనతా పార్టీ - తెలంగాణ**
**BHARATIYA JANATA PARTY**
**Telangana**
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
✆: 040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

వ్యవహార శైలికి అద్దం పడుతుంది. అమరవీరుల, ఉద్యమకారుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తేటతెల్లం చేసింది.

జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇస్తామన్నారు. కానీ వాటి ఊసే ఎత్త లేదు, ఉద్యోగస్తుల మధ్యంతర భృతి, పిఆర్‌సి గురించి మాట్లాడలేదు, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ గురించి కానీ, నిరుద్యోగ యువత కొలువుల భర్తీ గురించి కానీ మాట్లాడలేదు. జోనల్ వ్యవస్థపై శ్రీ నరేంద్ర మోడీ గారు, కేంద్ర ప్రభుత్వం ఉదారబావంతో, యుద్ధ ప్రాతిపదికన తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పంపిన నివేదికకు ఆమోదించడం జరిగింది. కనీస మర్యాద లేకుండా ధన్యవాదాలు చెప్పాల్సిన సమయంలో ఇంత చులకనగా మాట్లాడిన ముఖ్యమంత్రి దేశంలో ఎవరు ఉందరు. ఢిల్లీలో పిల్లిలా, తెలంగాణకు వచ్చాక ధాంబికాలు మాట్లాడుతున్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీని విమర్శించే స్థాయి ముఖ్యమంత్రికి లేదు. ఎస్సీ వర్గీకరణ విషయంలో ఎందుకు సాధించలేకపోయారో, ఎస్సీ వర్గీకరణ పట్ల చిత్తశుద్ధి లేదా హైకోర్ట్ విభజన విషయంలో ఎందుకు సాధించలేకపోయారో వివరించాలి.

మంత్రులకు, శాసనసభ్యులకు, ప్రజాసంఘాలకు, ప్రజలకు కనీసం కలవడం; అపాయింట్మెంట్ ఇవ్వని ముఖ్యమంత్రి–సచివాలయానికి సంవత్సరాల తరబడి రాకుండా పరిపాలన రాష్ట్ర ప్రజలకు తీరని ఆగ్రహం కల్గిస్తున్నది. శ్రీ నరేంద్రమోడీ గారు రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి గానీ మంత్రులు గాని ఎవరు వెళ్ళినా విన్నపాలు తీసుకొని సముచితమైన నిర్ణయాలను యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర ప్రయోజనాలు  కోసం తీసుకుంటున్నారు. ప్రధానమంత్రిపై ముఖ్యమంత్రి మాట్లాడిన తీరుపై వెంటనే క్షమాపణ చెప్పాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది.

ముఖ్యమంత్రి అహంకారం, నియంత్రుత్వం విధానం రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలలో తీవ్రమైన వ్యతిరేకత, విరక్తి కలుగుతున్నది. ప్రజల దృష్టి మళ్లించడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కుప్పిగంతులు, ముందస్తు అని తెలంగాణ సమాజం గుర్తిస్తున్నది. అధికార దుర్వినియోగంతో బస్సులను, ట్రాక్టర్లను సాధారణ జనానికి, ప్రభుత్వ రంగ బస్సులను రవాణా సౌకర్యం లేకుండా అవుటర్ రింగ్ రోడ్డును ఎక్కడికక్కడ త్రవ్వి సభ నిర్వహించిన ఈసభ ద్వారా ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ సాధించింది శూన్యం.

ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు చిన్న  సమావేశం నిర్వహించుకుంటామన్నా అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందిపెట్టే ఈ ప్రభుత్వం చివరకు కోర్టుల ద్వారా అనుమతులు తెచ్చుకున్నా గ్రామాలలో, పల్లెల్లో సమావేశాలకు రాకుండా నిర్బంధాలు అడ్డంకులు సృష్టిస్తున్నది. ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలు అన్న విషయాన్ని ఈ సభ విఫలమైన తర్వాతనైనా టిఆర్ఎస్ గ్రహించాలి.

ముందస్తుగా కానీ, సకాలంలో ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ ఎన్నికలకు సిద్ధంగా ఉంది. ఒంటరిగా పోటీ చేస్తాం. బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ అమిత్ షా గారితో నిన్న జరిగిన సమావేశంలో శ్రీ అమిత్ షా గారు మాకు స్పష్టంగా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. అస్సాం, హర్యానాలలో ఏ విధంగా అధికారం సాధించామో అదేవిధంగా తెలంగాణలో అధికారంలోకి వస్తామని అన్నారు. పక్కా ప్రణాళిక విధానాలతో తెలంగాణలో పనిచేస్తామని సెప్టెంబర్ 12 లేదా 15 ఎన్నికల శంఖారావం పూరించిడానికి స్వయంగా శ్రీ అమిత్ షా గారు రాష్ట్రానికి రానున్నారు. తెలంగాణలో పూర్తి బాధ్యతను తీసుకుంటానని శ్రీ అమిత్ షా గారు చెప్పడం జరిగింది. సమగ్ర వ్యూహ రచనతో, సమగ్ర ప్రణాళికతో రాష్ట్రంలో బిజెపి ఎన్నికలను ఎదుర్కొంటుంది. సెప్టెంబర్ 8, 9న జరిగే జాతీయ కార్యవర్గ సమావేశం ఢిల్లీలో ప్రత్యేకంగా తెలంగాణలో జరిగే ఎన్నికల మీద దృష్టి సారిస్తామని ఈ సందర్భంగా ఒక సమావేశానికి ఏర్పాటు చేస్తామని అన్నారు.

కర్ణాటకతో పాటు ఇతర రాష్ట్రాల నుండి ప్రముఖులు జాతీయ నాయకులు తెలంగాణలో పర్యటిస్తారని; ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్వహించే సభలకు జాతీయ నాయకులు ముఖ్యఅతిధిగా పాల్గొంటారు. 119 అసెంబ్లీ నియోజకవర్గాలు భారీ సభలను నిర్వహిస్తామని అన్నారు. మతోన్మాద ఎంఐఎం పార్టీతో టిఆర్ఎస్ పార్టీ కుమ్మక్కై తెలంగాణ ప్రజలకు గుదిబండగా మారాయని; టీఆర్ఎస్–ఎంఐఎం నుండి విముక్తి కావాలంటే ప్రత్యామ్నాయం బిజెపియేనని ప్రజలు గుర్తిస్తున్నారు.

కుమారస్వామి కర్ణాటకలో కేసీఆర్ సూచన మేరకే కాంగ్రెస్‌తో కలిసి అధికారాన్ని పంచుకున్నామని అంటే, నేటికీ కేసీఆర్ నుంచి ఏ విధమైన స్పందన లేదు. ఈ విషయం వాస్తవమా? కాదా? కాంగ్రెస్ పార్టీ చెప్పాలి. ఫ్యామిలీ ఫ్రంట్–ఫెడరల్ ఫ్రంట్ ఏమయ్యాయో ఒక్కమాట కూడా ఎందుకు చెప్పలేకపోయారు? డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పవిత్రమైన గ్రంధం ఇచ్చారు. రాజ్యాంగానికి అనుకూలంగా పరిపాలన జరుగుతుంది. కానీ తెలంగాణ ప్రజలందరూ టిఆర్ఎస్ పార్టీకి, కేసిఆర్ కుటుంబానికి సేవకులుగా ఉండాలని భావిస్తున్నారా? ఆదిలాబాద్ నుంచి మొదలుకొని అన్ని జిల్లాల ప్రజలకు కేంద్ర బిందువుగా సచివాలయం ఉంటే, సచివాలయానికి రాని మొట్టమొదటి ముఖ్యమంత్రి శ్రీ చంద్రశేఖర్ రావు. తెలంగాణ ప్రజలు కేసిఆర్ దృష్టిలో బానిసలా? ప్రగతి భవన్ దగ్గర, ఫాంహౌజ్  దగ్గర చేతులు పట్టుకొని నిలబడాలి అని భావించడం సరికాదు. నిరంకుశ నిజాం మెడలు వచ్చిన చరిత్ర తెలంగాణది. దీనికి కేసిఆర్ కుటుంబం అతీతమేమీ కాదని గ్రహించాలి.

**కార్యాలయ కార్యదర్శి**

భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
BHARATIYA JANATA PARTY
Telangana
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
☏:040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

**శ్రీ చింతా సాంబమూర్తి,** *బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి*
**03.09.2018 నాడు హైదరాబాద్‌లో విడుదల చేసిన**

# ప్రకటన

స్వామి పరిపూర్ణానంద హైదరాబాద్‌కు రానున్న నేపథ్యంలో బిజెపి రాష్ట్ర పార్టీ స్వాగతం పలుకుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం కొందరి మెప్పుకోసం స్వామి పరిపూర్ణానందపై నగర బహిష్కరణ విధించింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై హైకోర్టు స్టే విధించడంతో స్వామి పరిపూర్ణానంద రేపు హైదరాబాద్‌కు విచ్చేయనున్నారు. రేపు హయత్ నగర్ నుండి ప్రారంభం కానున్న ర్యాలీలో పెద్దయెత్తున బిజెపి కార్యకర్తలు పాల్గొంటారు.

**కార్యాలయ కార్యదర్శి**